# ఎజ్రా - దేవుని ప్రజలను పునరుజ్జీవింపజేయుట

## పరిశుద్ధాత్ముని ద్వారా సంఘపరమైన పునరుజ్జీవం మరియు వ్యక్తిగత రూపాంతరత

పిల్లలకు బోధించేవారు **R2b**ని చదవాలి.




### 1. ఎజ్రావలె మీరు కూడ మీ హృదయాన్ని మరియు మనసును సిద్ధపర్చుకొండి

పరిశుద్ధాత్మునిద్వారా దినదినం నూతనపర్చబడే జీవితంలోకి విశ్వాసులను నడిపించడానికి సహాయం చేయమని దేవున్ని అడుగు.

- జీవితాలను రూపాంతరపర్చగల పరిశుద్ధాత్మశక్తి నీ జీవితంలోనూ, విశ్వాసుల జీవితాల్లోనూ పనిచేయాలని ప్రార్థించు.

ఆయన కలిగించే రూపాంతరతను అడ్డుకొనే విషయాలేమిటో చూపించమని సర్వశక్తిగల దేవున్ని అడుగు వాటిని ఒప్పుకొని వదిలిపెట్టు.

యాజకులైన ఎజ్రా మరియు అతని తోటివారు ఇశ్రాయేలీయులను మొట్టమొదటి దీర్ఘకాలిక జాతీయ పునరుజ్జీవనానికి నడిపించారు. ఇది క్రీస్తుకు పూర్వం 400 సం.ల కాలంలో జరిగింది. ఆ రోజులలో దేవుని ప్రజలు పాతనిబంధనలోని ఆజ్ఞలననుసరించి నిష్ఠగా జీవించేవారు. వారు చేసిన పాపాలలో విగ్రహారాధికులను పెళ్ళిచేసుకోవడం కూడ ఒకటి.

ఎజ్రా **9:1-10:6**లోని వాక్యభాగం చదివి, ఎజ్రా మరియు అతని తోటివారు ఏం చేశారో కనుక్కోండి.

- వారు చేసిన పాపాలను బట్టి ఎజ్రా తన దుఃఖాన్ని ఎలా వ్యక్తపర్చాడో ఎజ్రా 9:3-4లో చూడండి.
- పాపాలను ఒప్పుకొంటూ ఎజ్రా చేసిన ప్రార్థన ఎంత నిబద్ధతతో కూడినదో ఎజ్రా 9:5-7 మరియు 13-15లో చూడండి.
- ప్రజలు తమ విచారాన్ని, బాధను ఎలా చూపారో ఎజ్రా 10:1లో చూడండి.
- షెకన్యా ప్రజలను ఏమి చేయమని చెప్పాడో ఎజ్రా 10:2-3లో చూడండి.

ఈ కథ నెహెమ్యా **8:1-9:3**లో కొనసాగింది.

వివిధ పట్టణాలలో ఉండే దేవుని ప్రజలంతా ఆయనను ఆరాధించడానికి ఒకచోట కూడుకొన్నారు.

- దేవుని వాక్యంపట్ల తమకున్న గౌరవాన్ని చూపించడానికి ప్రజలేం చేశారో నెహెమ్యా 8:1-3లో చూడండి.
- దేవున్ని ఆరాధించే సమయంలో ప్రజలు ఏ మూడు భంగిమలనుపాటించారో నెహెమ్యా 8:5-6లో చూడండి.
- ఎజ్రా ఒక్కడే బోధించలేదు. ఇతర బోధకులు ఏం చేశారో నెహెమ్యా 8:7-8లో చూడండి.

- బోధనవిన్న ప్రజలు ఏం చేశారో నెహెమ్యా 8:9లో చూడండి.
- ప్రజలేం ఒప్పుకొన్నారో నెహెమ్యా 9:1-3లో చూడండి.

ఏ విధంగా నూతన పర్చబడాలో క్రొత్త నిబంధన తెలుపుతుంది.

- మన జీవితాలలో నూతన సృష్టి ఎలా జరుగుతుందో యోహాను 3:1-16లో చూడండి.
- ప్రతి విశ్వాసి జీవితంలో ఏఏ విషయాలను దేవుడు నూతన పరుస్తాడో 2 కొరింథి 5:17లో చూడండి.
- దేవుని ముందు నీతిమంతులంగా నిలబడాలంటే పాపం విషయంలో మనమేం చేయాలో 1 యోహాను 1:8-10లో చూడండి.
- మనం చేయాల్సిన రెండు విషయాలను 1 పేతురు 2:1-3లో చూడండి.
- మనం చేయాల్సిన రెండు విషయాలను రోమా 12:1-2లో చూడండి.

కీర్తన 51:9-10లో దావీదు చేసిన పశ్చాత్తాప ప్రార్థనను కంఠస్థం చేయండి.

**2. మీ తోటి పనివారితో కలిసి వారమంతటికి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

- మీ ప్రాంతంలోని ఇతర సంఘాలతో కలిసి ఇశ్రాయేలీయులు చేసినట్టుగా, కలిసి దేవున్ని ఆరాధించి, పాపాలు ఒప్పుకొని, దేవుడిచ్చే సంతోషకరమైన నూతనత్వాన్ని స్వీకరించండి.
- విశ్వాస విషయంలో చల్లారిన స్థితిలో ఉన్న విశ్వాసులను దర్శించండి. పరిశుద్ధాత్మ ద్వారా యేసులో నూతన పర్చబడడానికి వారికి సహాయం చేయండి.




**3. మీ జత పనివారితో కలిసి ఆరాధనా సమయానికి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ఎజ్రా కథను చదవడానికి ఎవరినైనా సిద్ధపర్చండి. వారు దాన్ని కంఠతా చెప్పవచ్చు లేదా ఏకపాత్రాభినయం చేయవచ్చు.

ఈ అధ్యయనం మొదటి భాగంలో ఎజ్రా 8, 9 అధ్యాయాల నుండి మీరేం నేర్చుకొన్నారో దాని నుండి ప్రశ్నలడగండి.

ప్రతి ఒక్కరిని ప్రార్థించి తమ పాపాలు ఒప్పుకొనమని చెప్పండి. నైతికంగా దిగజారిపోవడం, వివాహేతర సంబంధాలు వంటి పాపాలను నిశ్శబ్దంగా తమ మనసులో దేవునితో ఒప్పుకోమని చెప్పండి.

**నూతన పర్చబడాలంటే ఏం చేయాలో వివరించండి.** ప్రజలందరూ సమూహంగా ఏం చేయాలని ఎజ్రా చెప్పాడో దానినే దేవుని బిడ్డలందరు చేయాలి.

- దేవుని వాక్యాన్ని జాగ్రత్తగా విని దానికి లోబడాలి.
- దేవుని ఎదుట మన పాపాలు ఒప్పుకొని పరిశుద్ధాత్ముని సహాయంతో వాటిని వదలిపెట్టి మర్చిపోవాలి.
- అనుదినం క్రీస్తు ద్వారా నూతనత్వం పొందునట్లు ప్రతి విషయాన్ని ఆ విధంగా ఒప్పుకొంటామని ఒకరితో ఒకరు ఒప్పందపడాలి. దేవునితోనూ నిబంధన చేయాలి.

దేవుడు వారిని నూతనపర్చునట్లు ఆయనతో యదార్థమైన ఒప్పదం చేసుకోమని విశ్వాసులను కోరండి.

- నిబంధన అంటే ఏమిటో చర్చించండి – అది ప్రతి ఒక్కరు కచ్చితంగా చేసే ఒడంబడిక లేదా వాగ్దానం.
- ఎజ్రా మరియు ఇశ్రాయేలు ప్రజలు ఏం చేశారో అది చేయడానికి విశ్వాసులు ఒకరినొకరు అంగీకరించాలని, దేవునితోనూ అంగీకరించబడాలని చెప్పండి.
- ప్రతి దినం పాపాలను ఒప్పుకోవడం ద్వారా పరిశుద్ధాత్ముడు మనలను నూతన పర్చునుట్లు అంగీకరించాలి.
- ప్రతి ఒక్కరు 2 కొరింథి.4:16 కంఠస్థం చేసేలా సహాయపడాలి. “కావున మేము అధైర్యపడము, మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు.”

రాజైన యోషియా ఇశ్రాయేలీయులలో ఏ విధంగా పునరుజ్జీవం కలిగించాడో తెలుపుతూ నాటికగా ప్రదర్శించమని పిల్లలకు బోదించే వారితో చెప్పి ఏర్పాట్లు చేయండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి : ఎజ్రా 6:19–21లో ఏం జరిగిందో క్లుప్తంగా వివరించండి.

- వారు పస్కా గొఱ్ఱెపిల్లను భుజించడం ద్వారా పండుగ చేసుకొన్నారు. ఈనాడు క్రీస్తే మన పస్కా గొఱ్ఱెపిల్ల.
- ముందుగా యాజకులు శుద్ధీకరణ స్నానం చేసేవారు. ఈనాడు మనం మన పాపాలు ఒప్పుకోవడం ద్వారా శుద్ధీకరణ పొందుతాం.

ప్రజలు తమ ఇరుగు పొరుగున ఉన్న అన్యుల నుండి తమ్మునుతాము వేరుపర్చుకొన్నారు, ఎందుకంటే పస్కా పండుగను ఆచరించడానికి అర్హులుగా ఉండాలని. ఈనాడు మనం ఒకరినొకరం ప్రేమించడం ద్వారా ప్రభువు భోజనం తినడానికి అర్హులముగా చేయబడుతున్నాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net